క్లుప్తంగా

పారిశ్రామిక యూనిట్ల స్థితిగతులపై సర్వే

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక యూనిట్ల (ఎంఎస్ఎంఈ) ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసుకుని, అవి ప్రగతిపథంలో పయనించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సర్వే చేస్తోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. మార్చి 15లోగా ఎంఎస్ఎంఈల వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్‌లో ఎంఎస్ఎంఈ సర్వే పురోగతిపై పరిశ్రమల శాఖతో పాటు వివిధ సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ సర్వే ప్రయోజనాలను పారిశ్రామిక యూనిట్ల యజమానులకు వివరించి సమాచారాన్ని అందించేలా ప్రోత్సహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు 39,491 యూనిట్ల సర్వే పూర్తయిందని, మిగిలిన దాదాపు 56 వేల యూనిట్ల సర్వేను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు కృషిచేయాలన్నారు.

రిటైర్డ్ పోలీసులకు ఆత్మీయ వీడ్కోలు

విజయవాడస్పోర్ట్స్: విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రాంతాల్లో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించి శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన ముగ్గురు పోలీసులకు ఎన్టీఆర్ జిల్లా అడ్మిన్ డీసీపీ కె.జి.వి.సరిత ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఏఎస్ఐలు ఎస్.ఎస్.నరసింహవర్మ, జి.నాగేశ్వరరావు, హోం గార్డ్ ఎం.విజయరాజులను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి సునీత, ఏసీపీ డి. ప్రసాదరావు, వెల్ఫేర్ ఆర్ఐ శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సోమయ్య పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా అందజేయాలి

పాయకాపురం(విజయవాడరూరల్): రాష్ట్రంలోని ముస్లిం, మైనార్టీలకు కూటమి ప్రభుత్వం రంజాన్ తోఫా అందించాలని ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా డిమాండ్ చేశారు. కండ్రిక లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పల్నాడు జిల్లాకు చెందిన షేక్ అబ్దుల్ రజాక్‌ను సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమిస్తూ నాగుల్ మీరా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ నేపథ్యంలో రాష్ట్రంలో తెలుపు రంగు రేషన్‌కార్డు వున్న ప్రతి ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా అందజేయాలన్నారు. కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ సాజిద్ అలీ, పల్నాడు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి

మధురానగర్(విజయవాడసెంట్రల్): మేధావి విద్యార్థులంతా కంప్యూటర్ రంగం వైపు వెళ్లడం వల్ల శాస్త్ర, సాంకేతిక రంగంలో శాస్త్రవేత్తల కొరత ఉందని వాటి వైపు కూడా విద్యార్థులు దృష్టి పెట్టాలని, అప్పుడే దేశం అగ్ర రాజ్యాల సరసన చేరుతుందని ప్రొఫెసర్ అన్నవరపు రవికుమార్ అన్నారు. మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి అధ్యక్షతన అతిథి ఉపన్యాసం జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థిలో శాస్త్రీయ దృక్పథం ఉండాలని, భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు.

కొత్త వాహన చట్టంలో భారీ జరిమానాలు

వివరాలు తెలిపిన ఎన్టీఆర్ జిల్లా సీపీ రాజశేఖరబాబు



విజయవాడస్పోర్ట్స్: ప్రభుత్వం తాజాగా సవరించిన మోటారు వాహన నూతన చట్టం ప్రకారం చట్టాన్ని ఉల్లంఘించిన వాహన చోదకులకు భారీ జరిమానాలు విధిస్తామని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులు, సవరించిన జీవో 21 ప్రకారం మార్చి ఒకటో తేదీ శనివారం నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని వెల్లడించారు. తాజా చట్ట సవరణలో పేర్కొన్న విధంగా ఉల్లంఘనపై ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధిస్తారని వివరించారు.

జరిమానాలు ఇలా:

- హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే రైడర్‌కు రూ. 1000 వెనుక కూర్చున్న వ్యక్తికి రూ. 1000
- బీమా సర్టిఫికెట్ లేకుండా వాహనం నడిపితే మొదటి సారి రూ.2,000, రెండోసారి రూ. 4,000
- లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ. 5000
- పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుండా వాహనం నడిపితే రూ. 1,500
- వాహనం డ్రైవ్ చేసేటప్పుడు చేతి సెల్ ఫోన్ ఉంటే మొదటిసారి రూ.1500, రెండోసారి రూ.10,000
- యూనిఫాం లేకుండా ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు నడిపితే మొదటిసారి రూ.150, రెండోసారి రూ.300
- సీట్ బెల్టు ధరించకుండా కార్లు నడిపితే రైడర్ రూ.1000, సహ ప్రయాణికుడికి రూ. 1000
- వాహనాల రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయకుండా నడిపిత మొదటిసారి రూ. 2000, రెండోసారి రూ. 5000
- అతి వేగంగా వాహనం నడిపితే రూ. 1000
- ట్రిపుల్ రైడింగ్ చేస్తే రూ. 1000
- రేసింగ్ చేస్తే మొదటిసారి రూ. 5000, రెండోసారి రూ. 10,000

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనారోగ్యాల బారిన పడకుండా చూసుకోవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. ఆమె శుక్రవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. అందులో భాగంగా నున్న ఒకటవ సచివాలయం పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పలు ఇళ్ల ఆవరణల్లో అపరిశుభ్రమైన వాతావరణం ఉండటాన్ని గమనించారు. ఈ సందర్భంగా వారితో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఎన్‌సీడీ-సీడీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు.



నున్నలో ఇళ్లలో అపరిశుభ్ర వాతావరణంపై ప్రజలతో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ సుహాసిని

నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సర్వేలో ప్రగతి సాధించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పలువురు ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా 'అంతర్జాతీయ టైలర్స్ డే' వేడుకలు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): అంతర్జాతీయ టైలర్స్‌డే వేడుకలు సింగ్‌నగర్‌లో శుక్రవారం ఘనంగా జరిగాయి. విజయవాడ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగ్‌నగర్ ఎంకే బేగ్ స్కూల్ వద్ద జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ పెద్దలు పాల్గొని కుట్టుమిషన్ రూపకర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కాకర్ల రామకృష్ణ మాట్లాడుతూ స్వయం ఉపాధి మీద జీవనం సాగిస్తున్న టైలర్స్‌ను ఆదుకునేందుకు ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో ధర్మానపు చార్లెస్, నాగేశ్వరరావు, శ్రీదేవి, సుభాన, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాసవిక్లబ్ ఆధ్వర్యంలో...

వాసవి క్లబ్ విజయవాడ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. రెండు దశాబ్దాలకు పైగా టైలర్ వృత్తిలో సేవలందిస్తున్న గోడవలస వెంకన్న తదితరులను ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేశారు. వీఎస్ కనమర్లపూడి వెంకట సుబ్బారావు, కేవీ భాస్కరరావు, సీహెచ్ శ్రీను, మంకాల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

ఏపీ రైతు, కౌలు రైతు సంఘాల డిమాండ్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వెటర్నరీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సమయంలో ఇచ్చే స్టైఫండ్ జనరల్ మెడిసిన్ విద్యార్థులతో సమానంగా పెంచాలని ఏపీ రైతు, కౌలురైతు, ఏఐవైఎఫ్ డిమాండ్ చేశాయి. ఈ మేరకు శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశాయి. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 1500 పశువైద్య పోస్టులు, వెటర్నరీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయా సంఘాలు డిమాండ్ చేశాయి. కలెక్టరేట్ వద్ద ఏపీ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జమలయ్య మాట్లాడుతూ పై డిమాండ్లపై శ్రీ వెంకటేశ్వర పశువైద్య విద్యాలయ అనుబంధ కాలేజీలు అయిన తిరుపతి, ప్రొద్దుటూరు, గన్నవరం, గరివిడి వెటర్నరీ కళాశాలల విద్యార్థులు ఫిబ్రవరి 3వ తేదీ నుంచి క్లాసులు బహిష్కరించి దీక్ష చేస్తున్నారన్నారు. విద్యార్థుల సమస్యలను మంత్రులు అచ్చెన్నాయుడు, నారా లోకేష్ ,యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌ల దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లామన్నారు. విద్యార్థుల ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మలీన్దు యల్లమందరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు బుడ్డి రమేష్, ఉపాధ్యక్షుడు పెయ్యల వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లంక గోవిందరాజులు, శీరం రవికుమార్, సింగంశెట్టి మోహన్ ప్రసాద్, గాడి అజయ్ కుమార్, జి.షైనీ, షేక్ నజీస్ భాను, నరేష్, కళ్యాణ్ ,స్వప్న, మేరీ, డి.రమేష్, మమత తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతు, కౌలు రైతు, యువజన సంఘాల ప్రతినిధులు

నేటి నుంచి ప్రాంతీయ గ్రాండ్ లాడ్జ్ సమావేశాలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): దక్షిణ భారతదేశ ప్రాంతీయ గ్రాండ్ లాడ్జ్ రెండు దశాబ్దాల తర్వాత విజయవాడలో నిర్వహిస్తున్నట్లు రీజనల్ గ్రాండ్ మాస్టర్ టీఎస్ మనోహర్ తెలిపారు. లబ్బీపేటలోని ఓ హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ గ్రాండ్ లాడ్జ్ ఆఫ్ సదరన్ ఇండియా సమావేశానికి ఈ ఏడాది విజయవాడ నగరం ఆతిథ్యం ఇస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో మార్చి ఒకటి, రెండు తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ సమావేశాల్లో దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి 1200 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. దేశంలో ప్రత్యేక పిల్లల కోసం పాఠశాలలకు సహాయం చేయడం, అంధత్వ నివారణ, వెనుకబడిన పిల్లలకు విద్య అందించడం వంటి మూడు ప్రధాన రంగాలను స్వచ్ఛంద ప్రాజెక్టులుగా గుర్తించి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

ఆదాయ పన్ను మార్పులు ప్రయోజనకరమే

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కేంద్ర బడ్జెట్ 2025-26లో ఆదాయపు పన్ను చట్టానికి సంబంధించి చేసిన మార్పులు ఎంతో ప్రయోజనకరమని సీఏ నారాయణ కంచంరెడ్డి అన్నారు. విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో శుక్రవారం చాంబర్ అధ్యక్షుడు గద్దం బాల వెంకట రవికుమార్ ఆధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో పాల్గొన్న నారాయణ మాట్లాడుతూ ఆదాయపు పన్ను శ్లాబులు, ఏయే శ్లాబుల్లో పన్ను చెల్లించాలి? ఎంత మేర పన్ను ప్రయోజనం కలుగుతుందో వివరించారు. సీఏ లక్ష్మీ కృష్ణజయంత్ ఉప్పులూరి మాట్లాడుతూ ఇన్వాయిస్ మేనేజ్‌మెంట్ సిస్టం, ఆటో జనరేటివ్, ఈ-వేబిల్లులో తప్పులకు వచ్చే పెనాల్టీలు, అప్పీలుకు వెళితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సీఏ నిట్టా రవికిషోర్ మాట్లాడుతూ రుణ గ్రహీతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏమేరకు రాయితీలు వస్తాయి తదితర అంశాలను కూలంకషంగా వివరించారు. కార్యక్రమంలో చాంబర్ ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ ఈమని దామోదర్, చాంబర్ ప్రతినిధులు కొత్తా దుర్గా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను చాంబర్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి

మధురానగర్(విజయవాడసెంట్రల్): అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని, నూతన ఆవిష్కరణలు చేయాలని నారాయణ స్కూల్స్ ఏజీఎం రమేష్‌రెడ్డి సూచించారు. మారుతీనగర్ నారాయణ పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఎక్స్ పో జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సైన్స్ ఎక్స్‌పోను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం చేసే ప్రతి పనిలోనూ సైన్స్ ఇమిడి ఉంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలోని ప్రతిభకు మెరుగులు దిద్దేందుకు తాము సైన్స్ ఎక్స్‌పో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను వివరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రావణి, స్వాతి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): జాతీయ సైన్స్ దినోత్సవం సింగ్‌నగర్ శ్రీచైతన్య స్కూల్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థినీ విద్యార్థులు భౌతిక, జీవ, రసాయన శాస్త్రాలలో తయారు చేసిన పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. కార్యక్రమానికి డాక్టర్ షేక్ సైరాబాను ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. స్కూల్ హెచ్ఎం పి.సుమాకిరణ్ మాట్లాడుతూ సర్ సీవీ రామన్ భౌతికశాస్త్రంలో చేసిన అపారమైన సేవలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతలపై కక్ష సాధింపు చర్యలు

వైఎస్సార్ సీపీ నేత పూనూరి గౌతంరెడ్డి

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ నాయకుల పట్ల పోలీసులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వైఎస్సార్ సీపీ నేత పూనూరు గౌతంరెడ్డి ఆరోపించారు. ఆయనపై సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసు విచారణ నిమిత్తం శుక్రవారం రాత్రి నార్త్ జోన్ ఏసీపీ స్రవంతి రాయ్ ఎదుట విచారణకు హాజరయ్యారు. అనంతరం బయటకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై నమోదైన హత్యాయత్నం కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను సైతం పోలీసులు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కోర్టు ఆదేశాలను సైతం తుంగలో తొక్కుతున్నారన్నారు. విచారణలో పోలీసులు పిలిచినప్పుడు సహకరించాలని మాత్రమే సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. కాని పోలీసులు విచారణతో సంబంధం లేకుండా ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌కు రావాలనడం ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే అని, పోలీసుల తీరుపై తాను సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు వెల్లడించారు.



ఎస్ఎన్‌పురం పోలీస్ స్టేషన్ ఎదుట మీడియాతో మాట్లాడుతున్న గౌతంరెడ్డి

బడ్జెట్‌లో పేదలకు ఒరిగిందేమీ లేదు

మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలను నిరుత్సాహపరిచిందని, బడ్జెట్‌లో పేదలకు ఒరిగిందేమీ లేదని వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు శుక్రవారం ఓ ప్రకటనలో విమర్శించారు. గత బడ్జెట్‌లో కూడా కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసిందని ఆరోపించారు. వైఎస్ జగన్ కంటే డబుల్ ఇస్తామని ఎన్నికల్లో నమ్మించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. మహిళలకు నెలకు రూ.1,500 ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదన్నారు. రూ. 3 వేల నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సుల ఊసే లేదని దుయ్యబట్టారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవకు నిధుల కేటాయింపుల్లో భారీగా కోత విధించారన్నారు. మొత్తానికి ఈ బడ్జెట్ ప్రజలను మాటలతో గారడీ చేసే మోసపూరిత బడ్జెట్ అని మల్లాది విష్ణు అభిప్రాయం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మధురానగర్ సెక్షన్ సాయిబాబా కాలనీ ఫీడర్ పరిధిలో విద్యుత్ వైర్లు మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ పి.రవీంద్రబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయిబాబా కాలనీ ఒకటవ లైన్ నుంచి 15వ లైన్ వరకు, గద్దే బాబురావు రోడ్డు, బాపూజీ రోడ్డు, కొబ్బరి తోట, పసుపు తోట పార్కు నుంచి రైల్వే ట్రాక్ చివరి రోడ్డు వరకు తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి తమ సిబ్బందికి సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

నేడు సిద్ధార్థ ఫౌండేషన్ ఉపకార వేతనాల పంపిణీ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం 5.30 గంటలకు తమ ఫౌండేషన్ 26వ వార్షిక ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సిద్ధార్థ ఫౌండేషన్ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

నేటి నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు

పాయకాపురం(విజయవాడరూరల్): పాయకాపురం, రాధానగర్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నుంచి ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ కె.శేఖర్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 8.30 గంటలకు పరీక్షహాలు లోకి అనుమతిస్తారని తెలియజేశారు.

ఏబీవీపీ నగర క్రీడోత్సవ్ ప్రారంభం

విజయవాడస్పోర్ట్స్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఖేలో భారత్ నగర క్రీడోత్సవ్-2025 పోటీలు పీబీ సిద్ధార్థ కళాశాల మైదానంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. పురుషులకు వాలీబాల్, కబడ్డీ, మహిళలకు కబడ్డీ, బ్యాడ్మింటన్(డబుల్స్), షాట్‌పుట్, 100 మీటర్ల రన్నింగ్ క్రీడాంశాలలో మూడు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకటగోపి తెలిపారు. పీబీ సిద్ధార్థ, మహిళా సిద్ధార్థ, వీఆర్ సిద్ధార్థ, పీవీపీ సిద్ధార్థ, ఎస్ఆర్ఆర్ సీవీఆర్, నలంద డిగ్రీ, పొట్టి శ్రీరాములు, కేబీఎన్, సిద్ధార్థ హోటల్ మేనేజ్ మెంట్, ఎస్ఆర్‌కె, లయోలా కళాశాలల జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని తెలిపారు. ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు దుర్గారావు, కార్యకర్తలు చరణ్, అఖిల్, వసీం, మురళి, ఏబీవీపీ జాతీయ మాజీ కార్యదర్శి సురేష్ ఈ పోటీలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిపుణులైన న్యాయ నిర్ణేతల సమక్షంలో అత్యంత పారదర్శకంగా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.పోటీలను ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) రవినాయుడు లాంఛనంగా ప్రారంభించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

AUTO MOBILE

VEHICLE FOR SALE

- Toyota Innova 2.5G E4 BS IV 8S, 2016 model. AP 39UF 7797. Vehicle for Sale. ✆ 98851 40988, 95500 93624

EDUCATION

- శ్రీనివాస టిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

REAL ESTATE

LAND FOR SALE

- నూజివీడు To మైలవరం బైపాస్ ఫేసింగ్‌తో అమరావతి ORR కి అతి చేరువలో 3 ఎకరముల కమర్షియల్ ల్యాండ్ అమ్మకమునకు కలదు. ✆ : 96667 19777

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తగిన ప్రయత్నం చేయాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనకర్తలు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE

- 100 చ॥గజాలు 1,50,000/- మాత్రమే 10 ఎకరాల మొక్కలతో అద్దంకి దగ్గరలో పూర్తి డవలప్‌మెంట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఇన్స్టాల్ మెంట్ సౌకర్యం కూడా కలదు ✆ 89851 39888

SERVICES

BUSINESS SERVICES

- Wanted Dealers: Angel Paints డిస్ట్రిబ్యూషన్ చేయుటకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వారిగా డీలర్ షిప్ కొరకు సంప్ర॥ 89771 51367, 8790178369.

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

WANTED

- విజయవాడలో సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు) ఇంట్లో పెద్దవారిని చూసుకొనుటకు (మగ) వర్కర్స్, అనుభవం గల టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ✆ 82978 71276
- క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమాస్తాలుగా పని చేయుటకు 10th ఆపై చదివి 30 సం॥ లోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర: Ph No: 888 632 4444
- పోరంకి- నిడమానూరు రోడ్డులో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Age : 35-45 సం॥, జీతం: 16,000/- 12 గం॥ డ్యూటీ, అర్హత 10th క్లాస్. ✆ 91545 19158
- ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు (మగ/ఆడ) 10th పాస్ మరియు వార్డ్ బాయ్స్ కావలెను. Age: 25 to 45 సం॥. ✆ 96782 38825
- Lady Teachers needed for a School in Poranki, Vijayawada. Salary: 24000/- to 28000/- Qualifications: M.Sc, MA, B.Tech, B.Sc. Please do not call send your details via whatsapp ✆ 85230 58441
- Wanted Female Exp. Tele Callers, Qly: Inter / Deg / PG. Salary: Up to 18 K + Incts + Bonus. Vijayawada. ✆ 99080 98305, 70933 19488
- అల్యాటెక్ సిస్టమ్స్‌లో పనిచేయుటకు లేత్‌మిషన్ టర్నర్స్, ఫిట్టర్స్, వెల్డర్స్, టెక్నికల్ సూపర్‌వైజర్స్, డ్రాఫ్ట్‌మెన్స్, మెకానికల్ ఇంజనీర్స్ కావలెను. సంప్ర. ✆ 96421 17517
- కస్టమర్స్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను, జీ: 15 వేలు - 40వేలు,ఫ్రీ రూం+భోజనం. HYD. 9847197888
- త్రినేత్ర హోంకేర్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీ :18K. , Ph : 8520980099, 8520874499



పబ్లిక్ నోటీసు

నా క్లైంట్స్ విజయవాడ కాపురస్తులు 1.ముజ్జి నరేష్ 2. మాకినేని శివశంకర్ ప్రసాద్ గురించి తప్పుడు ఆరోపణలు తో సాక్షి దినపత్రిక ది.26-02-2025 న గౌరవ జిల్లా కోర్టు లో O.S.No.143 / 2022 లో మాకు ప్రతివాదులు గా ఉండి కోర్టు సమన్లు తీసుకొని గత రెండేళ్లుగా కోర్టు లో హాజరు కానీ పొటిబండ్ల మంగమ్మ, ఆమె కుమారుడు, కుమార్తెలు కలిసి సదరు కోర్టు లో నిరూపించుకోకుండా తమ అడ్వకేట్ పోతిన వెంకట రాంబాబు గారితో పత్రికా ప్రకటన ప్రచురించబడింది. సదరు ఆస్తి విక్రయ అగ్రిమెంట్ చేసుకొని తమ దుర్బుద్ధితో రిజిస్ట్రేషన్ చేయుటకు నిరాకరించి నా క్లైంట్లను నష్టపరచడమే కాకుండా, వారిపై అవాస్తవలతో కూడిన తప్పుడు ఆరోపణలు చేసి వారి పరువుకు భంగం కలిగించినారు. నా క్లైంట్స్ పరువుకు భంగం కలిగించే దురుద్దేశంతో తప్పుడు ప్రచారం చేసి యున్నారు. తమ స్వార్థ పు ప్రయోజనాల కోసం, ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలను మేము ఖండిస్తున్నాము. కావున సదరు పత్రికలో నా క్లైంట్ల గురించి సరైన ఆధారాలు లేని తప్పుడు ప్రకటనను 7 రోజుల గడువు లోగా ఉపసంహరించుకుని, బహిర్గతంగా క్షమాపణలు చెప్పాలని ఈ నోటీసు ద్వారా ద్వారా తెలియపరుస్తున్నాను. లేని యెడల అసత్య ప్రకటనను ప్రచురించినందుకు మీపై పరువూ నష్టం దావా వేయగలరని, దానితో పాటు మా క్లైంట్స్ ను మోసం చేసినందుకు మీపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు వెనకాడమని మీకు తెలియపరుస్తున్నాను.

ఎం. ఎస్. ఫయాజ్ షేక్, న్యాయవాది
డోర్ నెం.4-1-139, 1వ అంతస్తు, సందీప్ ప్లాజా, మిల్క్ ప్రాజెక్ట్, కె.టి. రోడ్, విజయవాడ- 520 001.
ఫోన్ : 7075872345

పబ్లిక్ నోటీసు

నా క్లైంట్స్ విజయవాడ కాపురస్తులు 1. గుంటుపల్లి అశ్వర్ధ రామారావు 2. గుంటుపల్లి పవన్ కుమార్ 3. మాకినేని విష్ణువర్ధన్ గురించి తప్పుడు ఆరోపణలు తో సాక్షి దినపత్రిక ది.26-02-2025న తమ అడ్వకేట్ పోతిన వెంకట రాంబాబు గారితో పత్రికా ప్రకటన ప్రచురించబడింది. నా క్లైంట్లను నష్టపరచడమే కాకుండా, వారిపై అవాస్తవలతో కూడిన తప్పుడు ఆరోపణలు చేసి వారి పరువుకు భంగం కలిగించినారు. సదరు ఆస్తిలో కొంత భాగమును పొటిబండ్ల మంగమ్మ కుమారుడు పొటిబండ్ల సీతారామశాస్త్రి విజయవాడ విద్యాధరపురం సర్వే నెం. 18/1, 18/3 మరియు విజయవాడ విలేజ్ పోర్షన్ సర్వే నెం. 52/1, లోగల భూములలో అతని భాగమును నా క్లైంట్స్ విష్ణువర్ధన్ గారికి Doc. No.6281/2023 మరియు నా క్లైంట్స్ గుంటుపల్లి అశ్వర్ధరామారావు, గుంటుపల్లి పవన్ గార్లకు Doc. No. 6282/2023 గా రిజిస్టర్ కాబడినవి. సదరు ఆస్తి రిజిస్ట్రేషన్ గురించి తెలిసినా, నా క్లైంట్స్ పరువూ భంగం కలిగించే దురుద్దేశంతో తప్పుడు ప్రచారం చేసియున్నారు. తమ స్వార్థపు ప్రయోజనాల కోసం, ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలను మేము ఖండిస్తున్నాము. కావున సదరు పత్రికలో నా క్లైంట్ల గురించి సరైన ఆధారాలను లేని తప్పుడు ప్రకటనను 7 రోజుల గడువులోగా ఉపసంహరించుకుని, బహిర్గతంగా క్షమాపణలు చెప్పాలని ఈ నోటీసు ద్వారా తెలియపరుస్తున్నాను. లేని యెడల అసత్య ప్రకటనను ప్రచురించినందుకు మీపై పరువూ నష్టం దావా వేయగలరని, దానితో పాటు మా క్లైంట్స్ ను మోసం చేసినందుకు మీపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు వెనకాడమని మీకు తెలియపరుస్తున్నాను.

నరహరిశెట్టి రోహిత్, న్యాయవాది
డోర్ నెం.1-3/25-6/1, అప్పలస్వామి క్వార్టర్స్ స్ట్రీట్, విద్యాధరపురం, విజయవాడ-520001
ఫోన్: 9912433388

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, [illegible] గడియారం స్తంభం వద్ద రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

రుణగ్రహీతల చిరునామా: శ్రీ కూర్మల శ్రీనివాస్, తండ్రి : సాంబశివరావు, డోర్ నెం. 27-40-2, గోపాల కృష్ణయ్య వీధి, వార్డు నెం. 24, లక్ష్మీ సాయి [illegible], గవర్నర్‌పేట, విజయవాడ - 520002. వేరొక చిరునామా: శ్రీ కూర్మల శ్రీనివాస్, తండ్రి : సాంబశివరావు, డి.నెం.1-3/23-8/2, [illegible] విద్యాధరపురం, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర, విజయవాడ - 520012. శ్రీమతి కూర్మల భారతి, భర్త : శ్రీనివాస్, డోర్ నెం. 27-40-2, గోపాల కృష్ణయ్య వీధి, వార్డు నెం.24, [illegible] గవర్నర్‌పేట, విజయవాడ - 520002. వేరొక చిరునామా: శ్రీమతి కూర్మల భారతి, భర్త : శ్రీనివాస్, డి.నెం 1-3/23-8/2, [illegible] విద్యాధరపురం, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర, విజయవాడ - 520012.

సర్ / మేడమ్

[illegible] తేది.16-05-2019న [illegible] తేది. 16-05-2019 నాటికి [illegible] రూ.36,48,136/- [illegible] 60 రోజులలోగా [illegible] తేది.31.07.2019న [illegible] తేది.06-08-2019న (సాక్షి : విజయవాడ సిటీ ఎడిషన్(తెలుగు దినపత్రిక) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్ దినపత్రిక)) [illegible] తేది. 16-05-2019న [illegible] 30 రోజులలోగా [illegible]

స్థిరాస్తి వివరములు

(రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1718/2013, తేది. 11.03.2013 ప్రకారం): [illegible]

తేది: 25-02-2025 | ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, [illegible] గడియారం స్తంభం వద్ద రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

రుణగ్రహీతల చిరునామా: [illegible] కలపాల అజయ్, తండ్రి : [illegible], డి.నెం.14-189, పోరంకి, [illegible] మండలం, విజయవాడ రూరల్, ఆంధ్రప్రదేశ్ - 521137. [illegible] 59-13-2, 2వ అంతస్తు, గాయత్రీ నగర్, విజయవాడ - 520008. శ్రీ కలపాల అజయ్, తండ్రి : [illegible] డి.నెం. 74-5-4, ఫ్లాట్ నెం.10, [illegible] - 520010.

సర్ / మేడమ్

[illegible] తేది.29-06-2021న [illegible] తేది.28-06-2021 నాటికి [illegible] రూ.90,87,772.90 [illegible] 60 రోజులలోగా [illegible] తేది.28.10.2021న [illegible] తేది.31-10-2021న (వార్త : విజయవాడ ఎడిషన్(తెలుగు దినపత్రిక) మరియు ది హంస్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్ దినపత్రిక)) [illegible] తేది.29-06-2021న [illegible] 30 రోజులలోగా [illegible]

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, [illegible] 143 చ.గజాలు లేదా 119.565 చ.మీ.ల [illegible] 2018, తేది: 23.11.2018 [illegible]

పైన తెలిపిన హద్దులలో 143 చ.గజాలు లేదా 119.565 చ.మీ.ల [illegible]

తేది: 25-02-2025 | ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా